RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

*The Pride of Telugu national daily*



Wanted Reporters
తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను
తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శుక్రవారం18- 9- 2026 సంపుటి : 6 సంచిక : 221 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

## కేసీఆర్ కుటుంబం వేల కోట్లు గడించింది

హైదరాబార్, సెప్టెంబర్ 17**అభ్యుదయం**
: ఒకప్పుడు ఒక్క ఎకరం మాత్రమే ఉన్న కేటీఆర్‌కు నేడు వందల ఎకరాల భూ సామ్రాజ్యం ఎక్కడినుంచి వచ్చిందని రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆరోపించారు. అధికారాన్ని చూసుకుని.. ధరణి ఆయుధంగా.. ప్రభుత్వ, దళితుల భూములే లక్ష్యంగా.. కల్వకుంట్ల కుటుంబం భూ దోపిడీకి తెరలేపిందని ఆయన ధ్వజమెత్తారు.'తండ్రి భూ దందాలను చూశాం.. ఇప్పుడు 'డ్రా'మారావు భూదోపిడీలను చూద్దాం..




## వచ్చే మూడేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలు

ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ పనులు 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్దేశించారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ పనులను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. పనులను పరిశీలించి పనుల పురోగతిని ప్రాజెక్టు అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.




# సున్నా ఎకరాల నుంచి వేల కోట్ల ఆస్తులకు ఎదిగిన భూబకాసురుడు కేసీఆర్

- నాటి ఎన్నికల అఫిడవిట్‌లో ఆయనే వెల్లడించారు
- కటీఆర్ పేరుతో ఉన్న వ్యవసాయ భూమి
- ఎకరా అని 2009 అఫిడవిట్లో చూపారు
- ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయ్?
- భూస్వాముల కుటుంబమైతే భూముల వివరాలు ఎందుకు దాచారు?
- నిలదీసిన మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబానికిఆస్తులు.. ఉద్యమకారులకు అప్పులని వ్యాఖ్య



హైదరాబాద్, హనుమకొండ **అభ్యుదయం**
తనకు 2004 వరకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని అదే ఏడాది కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ స్వయంగా వెల్లడించారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి తెలిపారు. సున్నా ఎకరాల నుంచి వేల కోట్ల ఆస్తులకు ఎదిగిన భూబకాసురుడు కేసీఆర్ అని గురువారం ఎక్స్ వేదికగా మంత్రి మండిపడ్డారు. ఎకరా భూమి కూడా లేదని తెలిపిన కేసీఆర్‌కు.. ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక

మిగతా 2లో

# స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమాలు.
- ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.



ములుగు **అభ్యుదయం**
స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.
గురువారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లతో కలిసి మంత్రి 'స్వచ్ఛతా హి సేవ--2026' ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రచార పోస్టర్, బ్యానర్‌ను ఆవిష్కరించి , ప్రత్యేక సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి వరకు జిల్లావ్యాప్తంగా 'స్వచ్ఛతా హి సేవ--2026'

మిగతా 2లో

## రాష్ట్రంలోని గురుకులాల్లో టెండర్లలో 900 కోట్ల కుంభకోణం

- సరుకుల సరఫరా టెండర్లలో అక్రమాలు
- విద్యార్థుల ఆరోగ్యంతో సర్కార్ చెలగాటం
- బ్లాక్‌లిస్టులో పెట్టిన నాకాఫ్‌కు బాధ్యతలా?
- ఆ సంస్థను తొలగించేవరకూ పోరాటం
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్

2లో



హైదరాబాద్, **అభ్యుదయం**
రాష్ట్రంలోని గురుకులాల్లో సుమారు 15 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యంతో రేవంత్ సర్కార్ చెలగాటమాడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణభవన్‌లో గురువారం ఆయన బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు తుంగ బాలు, నాయకులు ఆర్ శివకుమార్, కొమ్మనబోయిన సైదులుయాదవ్, ఇబ్రహీంలతో కలిసి మీడియాతో మాట్లాడారు.రాజకీయ వార్తలు చదవండిగురుకులాల ప్రిన్సిపాళ్ల సలహాలు, సూచనలు తీసుకోకుండానే ఏకపక్షంగా సరుకుల సరఫరా బాధ్యతను నాకాఫ్‌కు అప్పగించడం ఏందని ప్రశ్నించారు. గురుకులాలకు సరఫరా

# 'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం కాదు.

- భూములు లాక్కోకుండా ప్రాజెక్టు చేపట్టండి
- రేవంత్ భూఆక్రమణల చిట్టా మా వద్ద ఉన్నది
- తిమ్మాపూర్ భూములపై విచారణ జరుపాలి
- నాకు, సునీతకు క్షమాపణ చెప్తాడనుకున్నం
- కానీ, సీఎంలో ఆ సంస్కారం కనిపించలే
- కేసీఆర్ గొప్పతనం రేవంత్‌కు తెలియదు
- అసెంబ్లీలో ఆయనది ఆత్మస్తుతి.. పరనింద
- కాంగ్రెస్‌కు నా సేవలేంటో ప్రజలకు తెలుసు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం





హైదరాబాద్,**అభ్యుదయం**
'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం కాదు. రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోకుండానే ఆ ప్రాజెక్టు చేపట్టాలి. బహదూర్‌గూడ భూముల వాస్తవాలపై సీఎం రేవంత్‌కు కనీస అవగాహన లేదు. ఆ ప్రాంత రైతుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటం చేస్తాం' అని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి స్పష్టంచేశారు. రంగారెడ్డి జిల్లాలో రేవంత్‌రెడ్డి ఎకడెకడ భూములు పోగు చేసుకున్నారో తమ వద్ద పూర్తి సమాచారం ఉన్నదని స్పష్టంచేశారు. తిమ్మాపూర్ భూదాన్ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని ఆమె ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

మిగతా 2లో

## సెర్ప్ ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళలకు భరోసా

- ద్వాక్రా మహిళల ఆర్థిక పురోగతి, జీవనోపాధుల విస్తరణే లక్ష్యం
- మంత్రి కొండపల్లి



అమరావతి, **అభ్యుదయం**
రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారత, జీవనోపాధి అవకాశాల విస్తరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూ లన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. విజయవాడలోని ఎన్‌టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంం

మిగతా 2లో

## సెర్ప్ ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళలకు భరోసా

ధ (సెర్ప్) కార్యాలయంలో గురువారం సెర్ప్ సీఈవో వాకాటి కరుణ, సెర్ప్ డైరెక్టర్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1,02,009 ఎస్‌హెచ్‌జీ సంఘాలకు రూ.15,054 కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు అధికారులు మంత్రికి సూచించగా నిర్దేశించుకున్న రూ.36,000 కోట్ల లక్ష్యాన్ని చేరుకునేలా బ్యాంకర్లతో సమన్వయం పెంచాలని మంత్రి ఆదేశించారు. స్త్రీనిధి ద్వారా 4.73 లక్షల మంది మహిళలకు రూ.4,800 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. బ్యాంకులు మంజూరు చేసే క్యాష్ క్రెడిట్ రుణాలపై ప్రాసెసింగ్, డాక్యుమెంటేషన్, ఇన్‌స్పెక్షన్ ఛార్జీల మినహాయింపు నిబంధనలపై మహిళలకు అవగాహన కల్పించాలని, గ్రామీణ సభలు, సమాఖ్యల నెలవారీ సమావేశాల అజెండాలో ఈ అంశాన్ని చేర్చాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి ఎస్‌హెచ్‌జీ మహిళకు 'ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన' (పీఎంజెజెబీవై), 'ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన' (పీఎంఎస్బీవై) పథకాల కింద బీమా రక్షణ కల్పించాలని, జిల్లా సమాఖ్యల ఇన్సూరెన్స్ కాల్ సెంటర్ల ద్వారా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌హెచ్‌జీ మహిళలు తయారు చేసే 65 రకాల ఉత్పత్తులను విక్రయించడానికి 4 స్వయం బ్రాండ్ సిగ్నేచర్ స్టోర్ల ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

## వచ్చే మూడేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలు

ఏలూరు, అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రైట్ కనెక్టివిటీ పనులు ఈ నెలాఖరు నాటికి, లెఫ్ట్ కనెక్టివిటీ పనులు నవంబర్ నాటికి పూర్తి కానున్నాయని తెలిపారు. రూ.536 కోట్లతో చేపట్టిన కుడి, ఎడమ గట్ల అనుసంధాన పనులు జరుగుతున్నాయని చెప్పారు. 2024 జూన్ తరువాత 10,491 ఎకరాల భూసేకరణ చేశామని గుర్తు చేశారు. నిర్వాసితులకు రూ.2,250 కోట్ల పరిహారాన్ని అందించామని వివరించారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరం భూమి కూడా సేకరించలేదని మండిపడ్డారు. అలాగే ప్రాజెక్టు నిర్వాసితులకు ఒక్క రూపాయి పరిహారం కూడా అందించలేదన్నారు. కేంద్రం ఇచ్చిన రూ.3,850 కోట్ల రియింబర్స్‌మెంట్ నిధులను ప్రాజెక్టుకు ఖర్చు చేయకుండా దారి మళ్ళించారని ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
గత ఐదేళ్లలో ఇరిగేషన్ రంగాన్ని విధ్వంసం చేసి, రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే మూడేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలను నిర్వహిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ముందుగా చెప్పినట్లే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువలను పూర్తి చేసి నీళ్లు విడుదల చేసి దశాబ్దాల కల నెరవేర్చామని స్పష్టం చేశారు. రానున్న మూడేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేసి 36 ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టారని పేర్కొన్నారు.

## కేసీఆర్ కుటుంబం వేల కోట్లు గడించింది

' అంటూ కేటీఆర్‌పై మంత్రి తీవ్ర ఆరోపణలు చేశారు. ' ఏళ్ల తరబడి కేటీఆర్ తన అమెరికా సక్సెస్ గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు.. చిన్నప్పటి నుంచే తనకు వందల ఎకరాల భూములు ఉన్నాయని చెప్పుకున్నారు. కానీ కేటీఆర్ స్వయంగా దాఖలు చేసిన 2009 ఎన్నికల అఫిడవిట్ మాత్రం ఒక్క ఎకరం భూమి ఉన్నట్లు చెబుతోంది. మరి 1 ఎకరం భూమి, వందల ఎకరాలుగా, వేల కోట్ల విలువైన భూములుగా ఎలా మారింది? ' అని మంత్రి నిలదీశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు అప్పులపాలైతే.. కేసీఆర్ కుటుంబం మాత్రం వేల కోట్ల విలువైన ఆస్తులను కూడబెట్టుకుందని మంత్రి ఆరోపించారు. అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబం భారీ ఆస్తులను కూడబెట్టుకుందని దుయ్యబట్టారు.
కుటుంబ పాలనలో అక్రమంగా ఆస్తులను కూడబెట్టుకున్న కేటీఆర్ ఇప్పుడు తెలంగాణకు నీతులు చెబుతుంటే.. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు.

## రాష్ట్రంలోని గురుకులాల్లో టెండర్లలో ౯౦౦ కోట్ల కుంభకోణం

అయ్యే వస్తువుల్లో గతంలోనే సుమారు రూ.2 వేల కోట్ల కుంభకోణాన్ని తాము బయటపెట్టామని చెప్పారు. ఇప్పుడు విద్యార్థుల ఆహారంలో ఉపయోగించే వస్తువుల సరఫరాలో సుమారు రూ.900కోట్ల విలువైన టెండర్లకు తెరతీశారని మండిపడ్డారు.గతంలో జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ పర్చేస్ కమిటీలు(డీపీసీలు) కలెక్టర్ల ఆధ్వర్యంలో నాణ్యమైన ఆహార పదార్థాలను కొనుగోలు చేసి విద్యార్థులకు అందించేవారని చెప్పారు. ప్రస్తుతం ఆహార సరఫరా వ్యవస్థను కేంద్రీకృతం చేశారని, ఒకే సరఫరాదారు ద్వారా లక్షలాది మంది గురుకుల విద్యార్థులకు ఆహారం అందించే విధానం తీసుకొస్తున్నారని మండిపడ్డారు. నేషనల్ కోఆపరేటివ్ అగ్రికల్చరల్ సొసైటీస్ ఫెడరేషన్ (నాకాఫ్) అనే సంస్థకు ఈ అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు.నగర పర్యటనలను అన్వేషించండిఆఫ్రికా నుంచి పప్పు గతంలో తాండూరు కందిపప్పు వంటి నాణ్యమైన స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఉండేదని, ఇప్పుడు ఆఫ్రికా నుంచి కందిపప్పు తీసుకువస్తున్నారని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. గతంలోనే మార్‌ఫెడ్ నాకాఫ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిందని తెలిపారు. శ్రీనివాస్‌రావు అనే వ్యక్తి నాకాఫ్‌ను నడిపిస్తున్నారని, కమీషన్ల కోసమే రేవంత్‌రెడ్డి సర్కార్ ఇదంతా చేస్తున్నదని ఆరోపించారు. గతంలో బెల్ట్, టై, ఐడీ కార్డు రూ.60లకు లభించే వస్తువులకు ఇప్పుడు రూ.240 వరకు చెల్లిస్తున్నారని విమర్శించారు. రూ.15 వేలకే లభించే బంకర్ బెడ్‌కు ప్రభుత్వం రూ.30 వేలు చెల్లిస్తున్నదని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి విద్యార్థికి వారానికి ఐదు గుడ్లు ఇచ్చేవారని, ప్రస్తుతం మూడు గుడ్లకు మించి ఇవ్వడం లేదని ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. గతంలో నెలకు నాలుగుసార్లు చికె న్, రెండుసార్లు మటన్ అందించే విధానం ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడెందుకు ఆ పరిస్థితి లేదని నిలదీశారు. గురుకులాల వ్యవస్థపై ముగ్గురు సంక్షేమ మంత్రులకు అవగాహన లేదని విమర్శించారు.

# స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజలందరినీ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కేవలం పారిశుధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా భాగస్వామి కావాలని అన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, న్యాయస్థానాల ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఇంటిలో ఉత్పత్తయ్యే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను వేరు చేయడం, ఇంటివద్దనే సేంద్రియ ఎరువు తయారు చేసుకోవడం, గ్రామ పంచాయతీల్లోని చెత్త వేర్పాటు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.
మార్పు విద్యార్థుల నుంచే ప్రారంభమవుతుందనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17, 18 తేదీల్లో పాఠశాలల్లో పరిశుభ్రత, చెత్త వేర్పాటు విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో గ్రామాల్లో చెత్త పేరుకుపోయిన ప్రాంతాలు, పారిశుధ్య నిర్వహణకు నోచుకోని ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 21, 22 తేదీల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, సామూహిక మరుగుదొడ్లు, ప్రార్థనా స్థలాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అవగాహన, ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.
ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని మంత్రి కోరారు. వాటికి ప్రత్యామ్నాయంగా జనపనార, వస్త్ర సంచులను వినియోగించాలని సూచించారు. సెప్టెంబర్ 23, 24




తేదీల్లో ఇంటివద్ద సేంద్రియ ఎరువు తయారీ, చెత్త వేర్పాటు, వర్మీ కంపోస్టు తయారీపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.
వినాయక మండపాల వద్ద ఉత్పత్తయ్యే పూలు, ఆకులు తదితర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి వర్మీ కంపోస్టు తయారీకి వినియోగించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా చెత్త ఉత్పత్తిని సాధ్యమైనంతగా తగ్గించి, వ్యర్థ రహిత వేడుకలు నిర్వహించేలా నిర్వాహకులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.
అక్టోబర్ 2వ తేదీ వరకు రూపొందించిన రోజువారీ కార్యాచరణ ప్రకారం జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో స్వచ్ఛత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేస్తూ 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్లు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో, మున్సిపల్ వైస్ చైర్మన్, డి ఆర్ డి ఓ రవీందర్, ఎస్బిఎం డిస్టిక్ కోఆర్డినేటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, వయోవృద్ధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే చంద్రబాబు సంక్షేమ డ్రామా

తాడేపల్లి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలపై బూటకపు ప్రచారం చేస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. అన్ని రంగాల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం, జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు ఇప్పుడు ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది.
తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీలను విస్మరించి మహిళలు, రైతులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ అవే హామీలను వల్లె వేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బలహీన వర్గాలకు, మహిళలకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయలేదని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేసిన తేదీ నుంచి కాకుండా, బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులు తమ పింఛన్ల దరఖాస్తుల ఆమోదం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.
జగన్ హయాంలో వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే చంద్రబాబు ఆ సమర్థవంతమైన వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఏదో ఒక సాకు చూపి లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తున్నారని, జగన్ హయాంలో దాదాపు 69 లక్షల మందికి పింఛన్లు అందగా, చంద్రబాబు ప్రభుత్వం సుమారు ఆరు లక్షల మందిని తొలగించిందని ఆరోపించారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి లేమిని స్పష్టం చేస్తోందన్నారు.

## సున్నా ఎకరాల నుంచి వేల కోట్ల ఆస్తులకు

# ఎదిగిన భూబకాసురుడు కేసీఆర్

పదేళ్ల పాలనలో కేసీఆర్ భూములు భారీగా పెరిగాయని 2004 నాటి ఆయన ఎన్నికల అఫిడవిట్ స్పష్టం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ కుటుంబానికి రూ.కోట్ల ఆస్తులు సమకూరితే.. తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలాయన్నారు.ఇవాళ కేసీఆర్ వద్ద రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నాయంటే పేదలు, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లనే సాధ్యమైందని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద రూ.లక్ష కోట్ల ఆస్తులను కల్వకుంట్ల కుటుంబం అక్రమంగా సంపాదించిందన్నారు. పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్న కేటీఆర్.. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో వాటిని ఎందుకు చూపలేదు... అంటే ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారా..? ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి 9 జిల్లాల్లో, 24 మండలాల్లో, 31 గ్రామాల్లో 440 ఎకరాల భూమి ఉందని, ఇదంతా ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం శాసనసభలో ప్రశ్నించారని... ఇదే కాకుండా బినామీల పేరుతోనూ వందల ఎకరాలు దోచుకున్నారని, రాష్ట్రాన్ని దోపిడీ చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.



కేటీఆర్, ఆయన భార్య, పిల్లల పేరుతో ఎర్రవల్లి, జన్వాడ, మర్కూక్, వెంకటాపూర్ పరిధిలో 123.19 ఎకరాలు ఉందన్నారు. అయితే 2009 ఎన్నికల సమయంలో కేటీఆర్ ఇచ్చిన అఫిడవిట్‌లో మాత్రం రంగారెడ్డి జిల్లా శామీర్‌పేట్ మండలం దేవరయాంజల్ సర్వే నంబరు 437లో ఎకరం వ్యవసాయ భూమి మాత్రమే ఉందని, దాని విలువ రూ.50 లక్షలుగా చూపారని మంత్రి తెలిపారు. కాగా కేటీఆర్ భార్య పేరుతో వ్యవసాయేతర భూమి అల్వాల్ పాకల్‌కుంట సర్వే నంబరు 569,676 పరిధిలో 660 గజాలు ఉందని, దాని విలువ రూ.67.20 లక్షలుగా చూపారన్నారు.. మల్కాజ్‌గిరి సర్వే నంబరు 171లో 534 చదరపు గజాల ప్లాట్, దాని విలువ రూ.32.04 లక్షలని, మొయినాబాద్ సర్వే నంబర్లు 94,99,100,101,102 పరిధిలో 400 చదరపు గజాలు ఉందని ఆయన పేర్కొన్నారు.

కొండాపూర్‌లో ఉన్న శ్రీనిలయ నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో మూడు ఫ్లాట్లు (101,348,35) ఉన్నాయని, వాటి విలువ రూ.90 లక్షలుగా పేర్కొన్నారని, అలాగే వివిధ ప్రాంతాల్లో 123 ఎకరాలు ఎలా వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి డిమాండ్ చేశారు. తాతల కాలం నుంచి భూస్వాములం, దొరలమని చెబుతున్న కేటీఆర్.. 2009 అఫిడవిట్‌లో వారికి ఉన్న ఈ భూముల వివరాలు ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. కాగా హనుమకొండ కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం హైదరాబాద్‌కు దీటుగా ఉమ్మడి వరంగల్ జిల్లా, ట్రైసిటీ అభివృద్ధి చేస్తోందన్నారు. గ్రేటర్ వరంగల్ జిల్లాలో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని మంత్రి ప్రకటించారు. నగరంలో తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి రూ.551 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

# 'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం కాదు

తెలంగాణ భవన్‌లో గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఖరిపై మండిపడ్డారు. తాను ఎన్నికల్లో పోటీచేసిన 2000 సంవత్సరం నుంచి ఇప్పటివరకు తన ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే తన ఆస్తులు పెరిగాయో, తగ్గాయో అర్థమవుతుందని తేల్చి చెప్పారు.రాజకీయ వార్తలు చదవండిఅసెంబ్లీ ఎదుట నిరసనలో మహిళా ఎమ్మెల్యేలమైన తాను, సునీతాలక్ష్మారెడ్డికి జరిగిన ఘోర అవమానంపై సీఎం ఎందుకు విచారం వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. బుధవారం నాటి శాసనసభలోనైనా సీఎం తమకు క్షమాపణ చెప్తారని ఆశించామని, కానీ ఆ సంస్కారం రేవంత్‌లో కనిపించలేదని తెలిపారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అమూల్యమైన సమయాన్ని సీఎం పూర్తిగా వ్యక్తిగత అంశాలు, దూషణలతో దుర్వినియోగం చేశారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. నోరుతెరిస్తే కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడమే ఆయన ఏకైక ఎజెండాగా మారిందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల ఆస్తుల జాబితా కోసం వెతుకోవాల్సిన అవసరం లేదని, అడిగితే తామే ఇచ్చేవాళ్లమని తేల్చి చెప్పారు. గతంలో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ అంటూ విషప్రచారం చేసిన రేవంత్‌రెడ్డి, నిన్న అసెంబ్లీలో కేసీఆర్‌కు ఉన్నది 66 ఎకరాలేనని ఒప్పుకొన్నారని గుర్తుచేశారు.డిక్షనరీలు శోధించండి

ఏనాడూ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలే..

గతంలో తాను 13 ఏండ్లపాటు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించానని, కానీ ఏనాడూ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసే దుస్థితి రాలేదని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఆ పరిస్థితిని నేడు రేవంత్‌రెడ్డి సరార్ తీసుకొచ్చిందని, తాను, సునీతా లక్ష్మిరెడ్డి స్వయంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల నుంచే సీఎం తమను లక్ష్యంగా చేసుకొని 'మీ బతుకు బస్టాండే' అంటూ అవమానకరంగా మాట్లాడారని గుర్తుచేశారు.

రేవంత్‌రెడ్డే ఫిరాయింపుదారుడు

తన భర్త ఇంద్రారెడ్డి చనిపోయిన తర్వాత 2000లో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలోనే తాను ఆ పార్టీలో చేరానని సబితాఇంద్రారెడ్డి వివరించారు. తాను చేసిన సేవలేంటో రంగారెడ్డి జిల్లా ప్రజలకు స్పష్టంగా తెలుసని చెప్పారు. ఎన్నో పార్టీలు మారిన రేవంత్‌రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక అర్హతే లేదని తెలిపారు.

# కేసీఆర్ కుటుంబ ఆస్తులపై విచారణ జరగాల్సిందే..

## టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ, సెప్టెంబర్ 17: ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన 'ఆఫ్ ది రికార్డ్' సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ ఆస్తుల పెరిగిపోవడంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.
మోదీజీ.. మీ రాజకీయ పరిజ్ఞానం అద్భుతం: పుతిన్
శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబ భూముల గురించిన వివరాలను చాలా లోతుగా సభ దృష్టికి తీసుకువచ్చారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. 2004, 2009 ఎన్నికల అఫిడవిట్లలో కేసీఆర్‌కు భూములు లేవని పేర్కొన్నారని,

కానీ 2014 నాటికి 35 ఎకరాలు, 2018లో మరింత పెరిగి, 2023 నాటికి 53 ఎకరాలు ఉన్నట్లు చూపించారని వివరించారు. 2023 నాటికి కేటీఆర్ కుటుంబ పేరిట 123 ఎకరాలు వచ్చాయని, 2026 నాటికి కేటీఆర్ 67 ఎకరాలు కొనుగోలు చేశారని తెలిపారు. సమర్పించిన అఫిడవిట్లకు, అసలు ఆస్తులకు ఎక్కడా పొంతన లేదని, తెలంగాణలో గజం భూమి లేని పేదలు ఎందరో ఉండగా కేసీఆర్ కుటుంబానికి ఇన్ని భూములు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూములపై కచ్చితంగా సమగ్ర విచారణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. తాము వారిని బదనామ్ (ప్రతిష్ట దిగజార్చడం) చేయడానికి ఈ విషయాలు మాట్లాడటం లేదని, సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన తర్వాత రాష్ట్రంలోని దళితులు, బీసీ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని అన్నారు. జన్వాడ ఫామ్‌హౌస్ తనది కాదని కేటీఆర్ అంటున్నారని, కానీ ఆయన అక్కడే ఉంటున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ ఫామ్‌హౌస్‌ను నిర్మించారని ఆరోపించారు. అయితే, ప్రభుత్వం ఎవరి ప్రైవేట్ ఆస్తులను లాక్కునే ఉద్దేశంతో లేదని స్పష్టం చేశారు.

# యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబు దారుణ హత్య..

## నిజామాబాద్‌లో కలకలం



ప్రముఖ యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఆమె భర్త చిథారి హరిబాబు దుండగుల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. నిజామాబాద్‌లోని ఆర్ఆర్ సెంటర్‌లో హరిబాబును గుర్తుతెలియని వ్యక్తి కొబ్బరికాయలు కోసే కత్తితో విచక్షణారహితంగా నరికి ప్రాణాలు తీశాడు. ఈ సంచలన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. యూట్యూబర్ వైష్ణవి హత్య కేసుకు, ప్రస్తుతం జరిగిన హరిబాబు హత్యకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. సాంకేతికవార్తలుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్‌కు చెందిన వైష్ణవి, చిథారి హరిబాబు ప్రేమ వివాహం చేసుకున్నారు. వైష్ణవి 'వైషు అమ్మ' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తూ సోషల్ మీడియాలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఆమె నాలుగు నెలల గర్భవతిగా ఉన్న సమయంలో ఈ ఏడాది మార్చి 17న తన నివాసంలో రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉండగా, భర్త హరిబాబే ఆమెను కత్తితో పొడిచి హత్య చేసి పరారయ్యాడు.
మరిన్ని కనుగొనండిఅదనపు కట్నం కోసం హరిబాబుతో పాటు అతని కుటుంబ సభ్యులైన తల్లి లక్ష్మి, అన్నలు ఆనంద్, అశోక్ సైతం వైష్ణవిని శారీరకంగా, మానసికంగా వేధించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇదే విషయమై మార్చి 16వ తేదీ రాత్రి వారి మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో హరిబాబు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తేలింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అప్పట్లో పరారీలో ఉన్న హరిబాబును కోరుట్ల శివారులో అరెస్ట్ చేయడంతో పాటు కుటుంబ సభ్యులపై కూడా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం బెయిల్‌పై బయటకు వచ్చిన హరిబాబు హత్యకు గురికావడంతో ఈ కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

# తెలంగాణకు భారీ వర్ష సూచన ఐదు రోజుల పాటు దంచికొట్టనున్న వానలు శనివారం నుంచి ఐదు రోజుల పాటు భారీ వర్షాలు



తెలంగాణతెలంగాణలో రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారాయి. రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శనివారం (19వ తేదీ) నుంచి వర్షాల తీవ్రత పెరగనుందని తెలిపింది. గురు, శుక్రవారాల్లో కూడా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో దాదాపు అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఐఎండీ హెచ్చరికల ప్రకారం.. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం వరకు ఈదురుగాలులు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు తెలిపారు. వాతావరణ నిపుణుడు టి.బాలాజీ సైతం తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా సెప్టెంబర్ 17, 18 తేదీల్లో రాత్రి, తెల్లవారుజామున తీవ్రమైన ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని అంచనా వేశారు. నగరంలో రాత్రిపూట మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నైరుతి రుతుపవనాల సీజన్‌లో రాష్ట్రంలో వర్షపాతం లోటు కొనసాగుతోంది. ఇప్పటివరకు తెలంగాణలో సాధారణంగా 664.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 536.5 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. ఇది 19 శాతం లోటును సూచిస్తోంది. ముఖ్యంగా హనుమకొండ జిల్లాలో అత్యధికంగా 42 శాతం వర్షపాతం తక్కువగా నమోదైంది. హైదరాబాద్‌లోనూ సాధారణ వర్షపాతం 550.8 మి.మీ. కాగా, ఇప్పటికి 432 మి.మీ. మాత్రమే కురిసింది. రానున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# భీమేశ్వర స్వామికి లక్ష్మి కటాక్షం.. రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం

రాజన్న సిరిసిల్ల: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఖజానాకు శ్రావణమాసంలో రికార్డు స్థాయిలో ఆదాయం లభించింది. శ్రావణమాసం సందర్భంగా గత 28 రోజుల వ్యవధిలో భక్తులు శ్రీ భీమేశ్వర స్వామి వారికి హుండీలో సమర్పించిన నగదు, బంగారు, వెండి కానుకలను బుధ, గురువారాలలో ఆలయ సిబ్బంది లెక్కించారు. మొదటిరోజు రూ. 1.91 కోట్ల నగదు లభించగా, రెండవ రోజు రూ. 1.81 కోట్ల ఆదాయం సమకూరింది. మొత్తం కలిపి రూ. 3,72,78,809 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో రమాదేవి వెల్లడించారు. రెండు రోజుల్లో కలిపి 201 గ్రాముల 400 మిల్లీగ్రాముల మిశ్రమ బంగారం, 16 కిలోల 600 గ్రాముల మిశ్రమ వెండి లభించినట్లు వెల్లడించారు.

# అవన్నీ వదంతులే..

## యూపీఐపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ వర్గాలు




రెండు వేలకు పైబడిన మర్చెంట్ యూపీఐ లావాదేవీలపై ఎమ్‌డీఆర్ చార్జీలు విధించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే నెల నుంచి ఈ చార్జీలు అమల్లోకి రానున్నాయి. అయితే, ఎమ్‌డీఆర్ చార్జీలపై జీఎస్టీని వ్యాపారులు భరించాలంటూ వస్తున్న వార్తలను ప్రభుత్వ వర్గాలు తాజాగా ఖండించాయి. ఎమ్‌డీఆర్‌పై జీఎస్టీని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో రాబట్టుకోవచ్చని పేర్కొన్నాయి. 'యూపీఐపై జీఎస్టీ అనేది వదంతి మాత్రమే. దాన్ని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో రాబట్టుకోవచ్చు. ఏదైనా సమస్య తలెత్తితే జీఎస్టీ మండలి దృష్టిసారిస్తుంది' అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఎమ్‌డీఆర్ విధింపుతో నగదు లావాదేవీలు పెరుగుతాయని కూడా ప్రభుత్వం భావించట్లేదని సమాచారం. యూపీఐ లావాదేవీలు తగ్గవని కూడా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కొత్త రూల్స్ ప్రకారం, అక్టోబర్ 15 నుంచి రూ.2 వేలకు పైబడిన యూపీఐ మర్చెంట్ లావాదేవీలపై 0.4 శాతం ఎమ్‌డీఆర్ చార్జీని విధించనున్నారు. అయితే, ఒక్కో లావాదేవీపై ఎమ్‌డీఆర్ చార్జీ గరిష్ఠంగా రూ.300లు మాత్రమే ఉండాలి. ఇక రైల్వే, టెలికమ్, ఇన్సూరెన్స్, ఇంధనం వంటి లావాదేవీల్లో ఒక్కో ట్రాన్సాక్షన్‌కు రూ.5 చొప్పున ఎమ్‌డీఆర్ విధిస్తారు. ఇక ఈ వ్యవస్థలో లొసుగులకు చెక్ పెట్టేందుకు కేంద్రం పేమెంట్ అగ్రిగేటర్‌లతో కూడా సంప్రదింపులు జరుపుతోంది. ఇదిలా ఉంటే ఎమ్‌డీఆర్‌పై జీఎస్టీతో (18 శాతం) ఏటా రూ.4 వేల కోట్ల వరకూ ప్రభుత్వానికి నిధులు సమకూరే అవకాశం ఉందని ఏఎమ్ఆర్‌జీ గ్లోబల్ సంస్థ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. రిజిస్టర్డ్ వాణిజ్య సంస్థలకు మాత్రం ఐటీసీ వల్ల జీఎస్టీ భారం కొంత వరకూ తగ్గుతుందని అన్నారు.

## తెలంగాణ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలి



అచ్చంపేట తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో జాతీయ జెండాను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన, ప్రజాస్వామ్య విలువలు తెలంగాణ అభివృద్ధి కోసం అందరం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు , అధికారులు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు మరియు సిబ్బందితో కలిసి ప్రజాపాలన దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. బల్మూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ ,.ప్రజాస్వామ్య విలువలు ,ప్రజల సంక్షేమం , అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తీరును ఆయన వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదన్న పేట్ లో దారుణం..

## కూతురిని వేధించొద్దని మందలించిన తండ్రి దారుణ హత్య



చార్మినార్ : కూతురిని వేధించొద్దని మందలించిన పాపానికి ఓ తండ్రిని యువకుడు దారుణంగా హత్య చేసిన ఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి.. బాగే జహేరా ప్రాంతానికి చెందిన హజ్మత్ అలీఖాన్ (55) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు కుమారుడు ఉమర్ అలీఖాన్ (16), కుమార్తె ఉన్నారు. కాగా, అదే ప్రాంతంలో నివాసముంటున్న హబీబ్ మహమూద్ (27) కొంతకాలంగా హజ్మత్ అలీఖాన్ కుమార్తెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని ఆమె తన తండ్రి దృష్టికి తీసుకెళ్లడంతో.. తన కుమార్తెను వేధించవద్దంటూ హజ్మత్ అలీఖాన్ హబీబ్ మహమూద్‌ను మందలించాడు. దీంతో కక్ష్య పెంచుకున్న హబీబ్ మహమూద్ పథకం ప్రకారం కత్తితో హజ్మత్ అలీఖాన్ ఇంటికి వెళ్లి ఆయనపై దాడి చేశాడు. కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన హజ్మత్ అలీఖాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రిని కాపాడేందుకు ప్రయత్నించిన ఆయన కుమారుడు ఉమర్ అలీఖాన్‌పై కూడా నిందితుడు కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి.
సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఉమర్ అలీఖాన్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చార్మినార్ జోన్ డీసీపీ కిరణ్ ఖరే సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిందితుడు హబీబ్ మహమూద్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ ఘటనపై మాదన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభ్యుదయం
The Pride of Telugu national daily
శుక్రవారం 18-9-2026

# బుల్లెట్ ట్రైన్ ముసుగులో భూకబ్జా!

సేకరించిన 650 ఎకరాలకు కంచె
అందులో సీఎంకు సన్నిహితుడైన ఎంపీకి 300 ఎకరాలు ధారాదత్తం
బహదూర్‌గూడలో భూములే కొనలే
కబ్జా ఆరోపణల్ని ఉపసంహరించుకోవాలి
ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 17: బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరిట పెద్ద ఎత్తున భూదందా జరుగుతున్నదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు కోసమని బహదూర్‌గూడలో రైతుల నుంచి స్వాధీనం చేసుకొన్న దాదాపు 650 ఎకరాల విస్తీర్ణానికి కంచె ఏర్పాటు చేశారని తెలిపారు. అందులోని సుమారు 300 ఎకరాల భూమిని సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఓ పార్లమెంట్ సభ్యుడు అగ్రిమెంట్ చేసుకున్నారని ఆరోపించారు.ప్రపంచ పటాలు పరిశీలించండి

పరిహారంగా రైతులకు ప్లాట్లు ఇచ్చే ప్రక్రియలో కూడా భారీగా కమిషన్ల దందాలకు తెరలేపారని, దందాలు చేస్తున్నది ఎవరో ప్రజలందరికీ తెలుసని స్పష్టంచేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బహదూర్‌గూడ భూముల వ్యవహారంలో తనపై సీఎం చేసిన ఆరోపణలను సుధీర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. అక్కడ తామెలాంటి భూములు కబ్జా చేయలేదని, అసలు అక్కడి భూములే కొనుగోలు చేయలేదని స్పష్టంచేశారు.

గతంలో తన కుమారుడు అకడ భూమి కొనుగోలుకు ప్రయత్నించగా, ఆ భూములకు సంబంధించి సరైన పత్రాలు (డాక్యుమెంట్లు) లేవని తెలియడంతో వెంటనే ఆ కొనుగోలు ప్రక్రియను విరమించుకున్నామని వివరించారు. ఆ నిరాధార వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడేండ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైనందున తన సీఎం పీఠం ఎకడ కదులుతుందోనన్న భయంతోనే రేవంత్‌రెడ్డి కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతల భూములపై అసత్య ప్రచారానికి తెరలేపారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

118 జీవోతో ప్రజల ఇక్కట్లు

గతంలో రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాల వల్ల జీవోనంబర్ 118 పరిధిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని సుధీర్‌రెడ్డి గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లుతెరిచి పాత జీవో ఆధారంగా బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ పరిధిలో రేవంత్‌రెడ్డి సోదరులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబం చేసిన వ్యవహారాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి ఆధారాలతో నిరూపించారని, వాటికి బదులివ్వలేకే సీఎం నిరాధారమైన వ్యక్తిగత ఆరోపణలకు దిగుతున్నారని చెప్పారు.

## రేవంత్‌కు కొండూరు లీగల్ నోటీసులు

భూకబ్జా ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని డిమాండ్
లేకుంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరిక




హైదరాబాద్, సెప్టెంబర్ 17 రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 అసెంబ్లీ వేదికగా నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు తరఫు న్యాయవాదులు గురువారం లీగల్ నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్లలో భారీగా భూములను రవీందర్‌రావు కైవసం చేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో పేర్కొన్న నేపథ్యంలో ఈ నోటీసులు పంపారు.నగర పర్యటనలను అన్వేషించండి

తనపై చేసిన అసత్య ప్రచారానికి 7 రోజుల్లోగా సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు చేపడుతామని కొండూరు రవీందర్‌రావు హెచ్చరించారు. అంతకుముందు రవీందర్‌రావు సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చినంక, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటి వరకు తన పాస్‌బుక్‌లో ఒక గుంట ఎక్కువ ఎక్కినట్టు తేలితే దేనికంటే దానికి రెడీ అని సవాల్ విసిరారు.

రేవంత్ ముక్కు నేలకు రాస్తవా?

రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ.. సిరిసిల్లలో 8 వేల ఎకరాలు కబ్జాకు గురైందని, బీఆర్ఎస్ నేతలకు ధారాదత్తం చేశారనడంలో వాస్తవం లేదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాలు కబ్జా చేశారని నిరూపిస్తే అంబేద్కర్ విగ్రహం ఎదుట ముక్కు నేలకు రాస్తానని, నిరూపించకపోతే రేవంత్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ముక్కు నేలకు రాయాలని సవాల్ విసిరారు.

# ప్రభుత్వ ఐటీఐల్లో నైపుణ్యాభివృద్ధికి పీఎం-సేతు

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలి

విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి





హనుమకొండ, సెప్టెంబర్ 17: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో (ఐటీఐ) నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.
గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పీఎం-సేతు పథకం, ప్రభుత్వ ఐటీఐల్లో నైపుణ్యాభివృద్ధి బలోపేతం తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి స్కిల్ అండ్ ఎంప్లాయిబిలిటీ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ అప్‌గ్రేడెడ్ ఐటీఐ (ఫ్రావీ-రాజుఖ) పథకం ద్వారా ప్రభుత్వ ఐటీఐల్లో మౌలిక వసతులు, శిక్షణ ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణను విద్యార్థులకు అందించే అంశాలపై అధికారులతో చర్చించారు.ఐటీఐలను పరిశ్రమల భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు పీఎం-సేతు కింద చేపట్టే కార్యక్రమాలు, ఇండస్ట్రీ భాగస్వాముల ఎంపిక, రాబోయే ఐదేళ్ల అభివృద్ధికి రూపొందించే స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక) తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం ద్వారా విద్యార్థులు, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేయాలని సూచించారు. జిల్లా నైపుణ్య కమిటీలను మరింత బలోపేతం చేసి, వివిధ శాఖల సమన్వయంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.
ప్రభుత్వ ఐటీఐల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ, పరిశ్రమలతో అనుసంధానం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ (ఆర్‌డీడీ) రాజా, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, వరంగల్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఎం. చందర్, హనుమకొండ ఐటీఐ ప్రిన్సిపల్ ఇ. సురేందర్, కాజీపేట ఐటీఐ ప్రిన్సిపల్ పి. వేణు, ఫ్యాక్టరీస్, బాయిలర్స్, ఎంప్లాయ్‌మెంట్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా 'ఆశీర్వాద దీపం' వెలిగించిన ఈటల








సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ప్రత్యేక కార్యక్రమం

ప్రధాని ఆయురారోగ్యాలతో దేశాన్ని ముందుకు నడిపించాలని ఆకాంక్ష

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన 'ఆశీర్వాద దీప' కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దీపం వెలిగించి ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగి దేశ ప్రధానమంత్రి స్థాయికి చేరుకున్న నరేంద్ర మోదీ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మోదీ జన్మదిన వేడుకలను ప్రజలు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన మోదీ ప్రస్తుతం మూడోసారి దేశ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారని ఈటల పేర్కొన్నారు. దేశ సేవలో ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని, విశ్రాంతి లేకుండా పనిచేయడం ఆయన ప్రత్యేకత అని ప్రశంసించారు.

'గతానికి ఇప్పటికీ పోలిక లేదు'

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధిని ప్రస్తావించిన ఈటల.. గతంతో పోలిస్తే ప్రస్తుతం రైల్వే స్టేషన్లలో మౌలిక వసతులు గణనీయంగా మారుతున్నాయని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.
దేశం ప్రపంచంతో పోటీపడేలా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని ఈటల అన్నారు. దేశానికి పాలకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని మోదీ చెబుతుంటారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ మరింత ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈటల తెలిపారు. భగవంతుడితో పాటు దేశ ప్రజల ఆశీర్వాదం ఆయనపై ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మోదీ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈటల రాజేందర్ తెలిపారు.

# విశ్వకర్మ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అండ

సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు అవసరమైన సహకారం

జిల్లా కేంద్రంలో భవనం, స్థలం, పరికరాల ఏర్పాటుకు కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, సెప్టెంబర్ 17విశ్వకర్మ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని, సంప్రదాయ వృత్తుల పరిరక్షణతో పాటు వృత్తిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.
శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ విశ్వకర్మ కుల సంఘాల ప్రతినిధులు తమ వర్గానికి సంబంధించిన సమస్యలు, జనాభా గణాంకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాబోయే జనగణనలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని కోరారు. కులవృత్తుల అభివృద్ధిపై జిల్లా స్థాయిలో త్వరలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాటిని విశ్వకర్మ వర్గాల ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వృత్తిదారులకు అవసరమైన సహకారం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విశ్వకర్మ వర్గాల్లోని కమ్మరి, కుమ్మరి, ఔసలి, వడ్లంగి, శిల్పి తదితర సంప్రదాయ వృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. వారి వృత్తుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. జిల్లా కేంద్రంలో విశ్వకర్మ వర్గాలకు భవనం, స్థలం, అవసరమైన పరికరాల ఏర్పాటుపై కలెక్టర్‌తో చర్చించి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ శిల్పకళ, చేతివృత్తులు, సంప్రదాయ నైపుణ్యాలకు విశ్వకర్మ ప్రతీకగా నిలుస్తారని పేర్కొన్నారు. సంప్రదాయ వృత్తుల్లోని నైపుణ్యాలను పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్‌పర్సన్ అంబాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, కౌన్సిలర్లు, విశ్వకర్మ కులసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలకు సమరశంఖం !

## సమష్టిగా కదం తొక్కుదాం

విజయవాడ,సెప్టెంబర్17:విజయవాడ నగర అభివృద్ధి, రాబోయే నగరపాలక సంస్థ (కార్పొరేషన్) ఎన్నిక లే ప్రధాన లక్ష్యంగా కూటమి శ్రేణులు సమష్టి కార్యాచరణతో ముందుకు సాగాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. గవర్నర్‌పేటలోని ఐవీ ప్యాలెస్‌లో బోండా ఉమా అధ్యక్షతన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నేతలు కార్యకర్త లకు దిశానిర్దేశం చేశారు.ఎమ్మెల్యే బోండా ఉమా 2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నగర సమగ్ర ప్రగతిని మళ్లీ గాడిలో పెట్టామని ఎమ్మెల్యే బోండా ఉమా పేర్కొన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, పార్కులు, నదుల సుందరీకరణ పనులను వేగవంతం చేశాం. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమష్టి కృషితో నగరానికి జాతీయ స్థాయిలో అవార్డులు దక్కడం గర్వకారణం. ఎన్నికల్లో ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నారనే దానికంటే నగరఅభివృద్ధే ధ్యేయం కావాలి. నాయకత్వం తీసుకునే తుది నిర్ణయానికి అంద రూ కట్టుబడి, కూటమి అభ్యర్థుల గెలుపునకు అంకితభావంతో పనిచేయాలి.ఎంపీ కేశినేని చిన్ని ఇటీవల జరిగిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లుగా, పలు సూచికల్లో సెంట్రల్ నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానం లో నిలవడం కార్యకర్తల కష్టానికి నిదర్శనమని ఎంపీ కేశినేని చిన్ని కొనియాడారు.ప్రభుత్వ పథకాల విస్తరణ: బొండా ఉమా సారథ్యంలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. ఆశావహులు ఎక్కువమంది ఉన్నప్పటికీ అందరికీ ఒకేసారి అవకాశం దక్కడం సాధ్యం కాదని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను భవిష్యత్తులో నాయకత్వం సముచితం గా గౌరవిస్తుంది. 29 వార్డుల్లో విజయదుం





దుభి: సెంట్రల్ పరిధిలో ని మొత్తం 29 వార్డుల్లో సమన్వయంతో పనిచేసి కూటమి జెండా ఎగురవే యాలని కోరారు.నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై నడిచి విజయవాడను మరింత ప్రగతిపథంలో నడిపిం చాలని సమావేశం ముక్తకంఠంతో తీర్మానించింది.

## పెంటయ్యపాలెంలో ఘనంగా వినాయక అన్నసమారాధన








మాడుగుల, సెప్టెంబర్17:అన కాపల్లి జిల్లా మాడుగుల మండలం పోతన పూడి అగ్రహారం పంచా యతీ పరిధిలోని పెంటయ్యపాలెం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు అంబరాన్నంటాయి. గ్రామంలో కొలువైన బాల వినా యకుడి సన్నిధిలో నూకమాంబ యూత్ ఆధ్వర్యంలో గురువారం భారీ అన్నసమారాధన కార్యక్ర మాన్ని అత్యంత వైభవంగా నిర్వహించా రు.గ్రామ పెద్దల సమక్షంలో, యూత్ సభ్యులంతా ఏకమై చేపట్టిన ఈ అన్నదాన మహోత్సవానికి గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,ద

భోజన సదుపాయం కల్పించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువకులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వేపూరికోటలో నూతన గ్రామ సచివాలయం ప్రారంభం



ములకలచెరువు,సెప్టెంబర్17: తంబళ్లపల్లి నియోజకవర్గం, మలకలచెరువు మండలం, వేపూరి కోటలో గురువారం నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో అమర్నాథ్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గుత్తికొండ త్యాగరాజు, టిడిపి మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధప్పలు ప్రారంభించారు. పూజా కార్యక్రమంతో నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 35 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధి పథకాల కోసం నిధులు కేటాయిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు, ప్రభుత్వం ప్రజలకు జారీ చేసే సర్టిఫికెట్లు, ఇతర పనులను సులభతరంగా పొందేందుకు వీలుగా ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కాంట్రాక్టర్ ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సచివాలయ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రమణ ప్రకాష్, ఎంపీటీసీ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ రవి చంద్ర, టిడిపి నాయకులు చిన్న కృష్ణ, వెంకటస్వామి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ములకలచెరువు మండల కేంద్రంలో ప్రజాదర్బార్ కార్యక్రమం



ములకలచెరువు,సెప్టెంబర్17 తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకలచెరువు మండలంలోని కేజీఎన్ కళ్యాణ మండపంలో శు క్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తంబ ళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు జి. శంకర్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొంటున్నట్లు తెలిపారుప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే అర్జీల ద్వారా తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## బీసీ క్షత్రియులకు తీవ్ర అన్యాయం !

### మల్లాడి రాజేష్ ఆవేదన




విజయవాడ,సెప్టెంబర్17 రాజకీయంగా, సామాజికంగా తమ వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఏ రాజకీయ నాయకుడూ తమను పట్టించు కోవడం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లాడి రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో నాయకుల గెలుపు కోసం అగ్నికుల క్షత్రియులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గుర్తింపు దక్కడం లేదని ఆయన పేర్కొన్నారు.విజయవాడ కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గతేడాది 90 మందితో ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీలో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి కనీసం ఒక్క స్థానం కూడా కేటాయించక పోవడం, సేవా కార్యక్రమాల్లో అవకాశం కల్పించకపోవడం విచారకరమన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో తిరస్కారం: విజయవాడ కార్పొరేషన్‌లో డివిజన్ల సంఖ్య 64 నుంచి 86కు పెరిగినా తమ సామాజిక వర్గానికి న్యాయం జరగలేదని దుయ్యబట్టారు.కండ్రిక, పైపుల రోడ్డు,బాంబే కాలనీ, రాణిగారి తోట, సింగ్‌నగర్, శ్యామమూర్తి రోడ్డు, గాంధీనగర్, కృష్ణలంక, పడమట, భవానీపురం, గొల్లపూడి తదితర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో జనాభా ఉన్నప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యంకల్పించలేదని తెలిపారు. తమ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు, ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని, రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీల్లో తాగునీటి వసతి !

### రోటరీ సేవలు పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ,సెప్టెంబర్ 17 సేవా దృక్పథంతో ముందుకొచ్చి అంగన్ వాడీ కేంద్రాలకు తాగునీటి వసతి కల్పిస్తున్న రోటరీ క్లబ్ సేవలు ఎంతో అభినందనీయమని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. గుణదల పరిధిలోని 3వ డివిజన్‌లో గల ఈఎస్ఐ ఆసుపత్రి సమీప దాసరి గిరిధర అవంతి అంగన్‌వాడీ కేంద్రం, లూర్థు నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో రోటరీ క్లబ్ విజయవాడ ఈస్ట్ సౌజన్యంతో రూ.60 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన సింటెక్స్ వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ పనులను ఆయన గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పాఠశాలలు, అంగన్‌వాడీల్లో నాణ్యమైన మెనూతో పౌష్టికాహారాన్ని అందిస్తోందని తెలిపార.ఈ కేంద్రాల్లో తాగునీటి ఎద్దడి ఉన్నట్లు స్థానికులు తన దృష్టికి తీసుకురాగా, రోటరీ క్లబ్ తక్షణమే స్పందించి వాటర్ ట్యాంకులతో పాటు పాఠశాల మైదానాల అభివృద్ధికి కూడా సహకారం అందించిందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 'పీ--4' (పీపుల్-పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) స్ఫూర్తితో పేదలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావడం ముదావహమన్నారు.కార్యక్రమంలో నాయకులు గద్దె రమేష్, తాడి బాబూరావు, పేరేపి ఈశ్వర్, నిమ్మగడ్డ దుర్గాప్రసాద్, ముమ్మనేని ప్రసాద్, దయాల శిరీషా గాంధీ, యలమంచిలి పండు, బండి సాయి కోమలి, గణేష్,సుబ్బారావు, శివలక్ష్మి, రాగాని సాయి, గుంజా ఏసు, ఎండీ అమానుల్లా, గల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లలమామిడాడ లో విశ్వకర్మ జయంతి వేడుకలు



పెదపూడి/గొల్లలమామిడాడ, సెప్టెంబర్17 సృష్టి, నిర్మాణం, నైపుణ్యం మరియు ఆధునిక సాంకేతికతకు ఆది దైవంగా భావించే విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను పెదపూడి మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పెదపూడి మండల అధ్యక్షుడు ముమ్మిడి శివ ప్రజలకు, శ్రామికులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు సమాజంపై నిరంతరం ఉండాలని ఆకాంక్షించారు. దేశ సమగ్ర నిర్మాణంలో తమ అకుంఠిత శ్రమ, అద్భుత సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యంతో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు, శిల్పులు, ఇంజినీర్లు, వివిధ చేతివృత్తుల నిపుణులు సమాజానికి వెన్నెముక వంటి వారని కొనియాడారు. శ్రమజీవుల సేవలను గుర్తించి వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, మురమళ్ళ వెంకటరమణ, శివాజీ ,ఝాన్సీ, విశ్వకర్మ జయంతి మండల ఇన్‌ఛార్జ్ కడియం మురళీకృష్ణ, నాయకులు వడ్డూరి సుధాకర్, జొన్నకోటి సుధాకర్‌లతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విశ్వకర్మ భగవానునికి పూజలు నిర్వహించారు.

## అగనంపూడిలో కొమ్మోజు భీష్మచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు





అగనంపూడి,సెప్టెంబర్17 విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని అగనంపూడి లో విశ్వకర్మ పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొమ్మోజు భీష్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వకర్మ భగ వానుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి ఆశీస్సుల తో ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం, వృత్తి రంగంలో అభివృద్ధి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సేవా సంఘం ప్రతినిధులు సత్తిబాబు, ప్రసన్న, సుజాత, పద్మ , వంశి, అశోక్, అప్పారావు, చిన్న శర్మ గారు,భక్తులు, స్థానికులు, యువత మరియు వివిధ వృత్తులకు చెందిన పలువురు పాల్గొని స్వామివారిని దర్శించుకు ని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో అగనంపూడిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ బొండా ఉమాకు ఘన సత్కారం

విజయవాడ,సెప్టెంబర్17 తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టీఎన్‌టీయూసీ) రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గానియమితులైన విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావును 64వ డివిజన్ టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సురవరపు నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు బొండా ఉమాను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శాసనసభలో నిరంతరం కార్మికుల హక్కుల కోసం గళం వినిపించే బలమైన నేతకు ఈ కీలక బాధ్యత దక్కడం హర్షణీయమన్నారు. ఉమామహేశ్వరరావు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మిక విభాగం మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ, తనపై విశ్వాసంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా ముందుకెళ్తానని, కార్మిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాజేష్, రాజా లింగం, పైడేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రష్యా చమురు కొనవద్దని అమెరికా అల్టిమేటం



రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేస్తున్న భారత్ వంటి దేశాలకు డొనాల్డ్ ట్రంప్ సర్కారు హెచ్చరికలు చేసింది. రష్యాపై ఆధారపడటం తగ్గించుకోకపోతే అసాధారణమైన ఆర్థిక ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. రష్యా చమురును ఇతర దేశాలు కొనుగోలు చేయకుండా కొత్త ఆంక్షలతో కూడిన బిల్లును యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అమెరికన్ కాంగ్రెస్‌లో రిపబ్లికన్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంటల్ మాట్లాడుతూ.. 'భారత్, చైనాలకు మా సందేశం ఒక్కటే. మీ పద్ధతి మార్చుకోండి. మీకు కావాల్సిన చమురు, గ్యాస్‌ను వేరే దేశాల నుంచి కొనండి. బుజ్జగింపులు సరైన వ్యూహం కాదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కొత్త ఆంక్షల ద్వారా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలవైపు నెట్టి, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. "పుతిన్, మా దగ్గర నీ నంబర్ ఉంది. ఉక్రెయిన్.. మీరు ఒంటరి కాదు" అని ఆయన అన్నారు.'లిండ్సే ఓ గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ చట్టం, రష్యా అధికారులు, బ్యాంకులు, అలాగే రష్యా ఇంధనాన్ని ప్రపంచవ్యాప్తంగా రవాణా చేస్తున్న 'షాడో ఫ్లీట్' (రహస్య ట్యాంకర్ల వ్యవస్థ) పై కఠిన ఆంక్షలు విధిస్తుంది. ఈ చట్టం ప్రకారం.. రష్యా నుంచి అత్యధికంగా చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటున్న మొదటి ఐదు దేశాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి కట్టబెడుతుంది. ఈ జాబితాలో భారత్, చైనాలు ప్రధానంగా ఉన్నాయి.అయితే రష్యా గ్యాస్ ఎగుమతుల్లో 15 శాతం కంటే తక్కువ దిగుమతి చేసుకుంటూ వాటిని తగ్గించడానికి గణనీయమైన చర్యలు తీసుకున్న దేశాలకు మినహాయింపు ఇచ్చారు. ఈ బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో 262-159 ఓట్ల తేడాతో ఆమోదం లభించింది. ప్రస్తుతం ఇది అధ్యక్షుడు ట్రంప్ సంతకం కోసం వేచి ఉంది. అమెరికా హెచ్చరికలపై భారత ప్రభుత్వం తీవ్రంగా, స్పష్టంగా స్పందించింది. తమ దేశ ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ దేశాల నుంచి ఇంధన సరఫరాలను కొనసాగిస్తామని స్పష్టంచేసింది.అమెరికా తీసుకుంటున్న ఇలాంటి చర్యలు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తాయని తాము ముందుగానే వాషింగ్టన్‌ను హెచ్చరించినట్లు న్యూఢిల్లీ పేర్కొంది. ఈ బిల్లు ఆమోదాన్ని గమనించామని, దీనివల్ల ద్వైపాక్షిక సంబంధాలపై, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై పడే ప్రభావం గురించి గత కొన్ని నెలలుగా అమెరికన్ అధికారులతో జరిగిన చర్చల్లో చాలా స్పష్టంగా వివరించామని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కూడా ఆ ప్రకటనలో ప్రభుత్వం స్పష్టంచేసింది.దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక సంస్థలతో కలిసి ఈ చట్టంవల్ల కలిగే పరిణామాలను ఎదుర్కొంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. తమ భారీ జనాభా, ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సురక్షితమైన, సరసమైన, నమ్మకమైన ఇంధన సరఫరాలు అత్యవసరమని భారత్ తన వైఖరిని తెలియజేసింది.

## ఇకపై మెడికల్ స్టోర్లలో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరి..



దేశంలోని మెడికల్ స్టోర్లలో ఇకపై సీసీటీవీ కెమెరాలు తప్పనిసరి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రతిపాదన చేసింది. ఇందుకోసం ఇప్పటికే ఉన్న డ్రగ్స్ రూల్స్, 1945 చట్టంలోని రూల్ 65కు సవరణలు చేయాలని ప్రతిపాదించింది. సెప్టెంబర్ 8న దీనిపై డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేసింది.మెడికల్ షాపుల్లో ప్రిస్క్రిప్షన్ డ్రగ్స్ మాత్రమే అమ్మేలా చూడాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ ప్రతిపాదన తీసుకొచ్చింది. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా రిజిష్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్ రాసే ప్రిస్క్రైబ్డ్ మెడిసిన్స్ మాత్రమే అమ్మేలా పర్యవేక్షించే వీలుంటుంది. డ్రగ్స్ విక్రయ చట్టం బలంగా అమలవుతుంది. డ్రగ్స్ (అమెండ్‌మెంట్) రూల్స్, 2026, సబ్ రూల్ 2ఏ పేరుతో కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ఇప్పటికే ఉన్న రూల్ 65, సబ్ రూల్ 2 తర్వాత దీన్ని ప్రతిపాదించారు. హోల్‌సేల్ సరఫరా కాకుండా ఇతర ఏ డ్రగ్స్ అయినా సరఫరా, రవాణా వంటివన్నీ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారమే సాగాలి.అందుకోసం తప్పనిసరిగా సీసీటీవీ నిఘా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకుంటోంది. మెడికల్ స్టోర్లలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డైన వీడియోలను కనీసం మూడు నెలలపాటు నిల్వ చేయాలి. ఇదే సమయంలో ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన రూల్స్‌పై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తెలియజేయవచ్చు.

# నేను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించా..

### గోడల మీద పెయింట్ వేసుకునే నీ సంగతి నాకు తెలియదా : కేటీఆర్




గోడల మీద పెయింట్ వేసుకునే నీ సంగతి నాకు తెలియదా..కొండారెడ్డిపల్లి పోయి అడిగితే మీ బతుకు మొత్తం బయటపడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై(=వఝుత్ష్ట్ర) ఫైర్ అయ్యారు. కేసీఆర్‌కు 1000 ఫాం హౌస్ వద్ద ఎకరాలు ఉందని ఒకసారి, నేడు 67 ఎకరాలని మరోసారి సీఎం చెప్పిన అబద్ధాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్‌లో 150 బెడ్ రూంలు ఉన్నాయని.. బంగారు బాత్రూంలు ఉన్నాయని చేసిన చిల్లర వ్యాఖ్యల్లో ఎంత నిజం ఉందో.. నిన్న రేవంత్ చేసిన ఆరోపణల్లో కూడా అంతే నిజం ఉందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయని మభ్యపెట్టే దాంట్లో ఎంత నిజం ఉందో, రేవంత్ రెడ్డి నిన్న మాట్లాడిన మాటల్లో కూడా అంతే నిజముందని ఎద్దేవా చేశారు.రాజకీయ వార్తలు చదవండి

కేసీఆర్ ఇళ్లు రెండు ఎకరాల్లో ఉండేది

కేసీఆర్ పుట్టినప్పుడే ఆయన ఇళ్లు రెండు ఎకరాల్లో ఉండేది. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల భూమి ఉండేది. చింతమడకలో ఉన్న రెండెకరాల ఇంటిని కూడా ప్రభుత్వ పాఠశాలకు కేసీఆర్ రాసిచ్చారని గుర్తు చేశారు. గోడల మీద పెయింట్ వేసుకునే నీకు జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్ ఉండొచ్చు కానీ.. కేసీఆర్‌కు వ్యవసాయం చేసుకోవడానికి భూమి ఉండొద్దా అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు మొదటినుండే వందల ఎకరాలు ఉన్నాయి. కేసీఆర్ దొర అంటావా, లేక ఈ మధ్య సంపాదించు కున్నాడు అంటావా? ఏదో ఒకటి ఫిక్స్ అవ్వు రేవంత్ రెడ్డి అని సూచించారు. నేను అమెరికాలో ఆరున్నర సంవత్సరాలు ఉద్యోగం చేసి సంపాదించుకున్నాను. నువ్వు ఏమీ చేసి సంపాదించావు రేవంత్ రెడ్డి? అని నిలదీశారు.

నీకు బుద్ధి, జ్ఞానం ఉందా?

రేవంత్ రెడ్డి 7 ఏండ్లు డిగ్రీ చదివిండు అని ఎద్దేవా చేశారు. కొండల్ రావు అని కూకట్‌పల్లిలో ఒక పెద్దాయన ఉంటే ఆయన ఆస్తులు కూడా మా దాంట్లో రేవంత్ రెడ్డి వేసేశాడు. ఆయనకి మాకు చుట్టరికం కూడా లేదు.. కేవలం వెలమ కులం అంతే. కేసీఆర్ అక్కాచెల్లెలు, అన్నతమ్ముళ్ల సంతానం 300 మంది ఉంటారు. వాళ్ల ఆస్తులు కూడా మా ఖాతాలో కలిపెయ్.

సంతోష్ రావుకి మాకు చుట్టరికం ఉంటే ఆయన ఆస్తులు కూడా కేసీఆర్ ఖాతాలో వేస్తావా? నీ అన్నతమ్ముళ్ల వాళ్ల పిల్లల ఆస్తులు నీ ఖాతాలో వేస్తే ఎలా ఉంటుంది? అని నిలదీశారు. నవీన్ రావుకి, కొండల్ రావుకి మాకు ఏం సంబంధం? నీకు బుద్ధి జ్ఞానం ఉందా అని ప్రశ్నించారు.

# ఐపీఎస్ ఆఫీసర్ బుష్రా బానో వీడియోపై వివాదం..

### బదిలీ ఆదేశాలు జారీ





కోల్‌కతా: ఖరగ్‌పూర్ అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపడుతున్న ఐపీఎల్ బుష్రా బానో(దీబంష్ట్రతీఝ దీఝఅశీ)ను బదిలీ చేస్తూ పశ్చిమ బెంగాల్ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇటీవల బుష్రా ఓ వీడియోను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. సివిల్ సర్వీసెస్‌కు ఎలా వచ్చానన్న కోణంలో ఆమె తన జర్నీ గురించి వీడియోలో పేర్కొన్నారు. అయితే తన ప్రసంగంలో అసలామాలేకుం, ఇషా అల్లా అంటూ ఉర్దూ భాషలో గ్రీటింగ్స్ తెలిపింది. సౌదీ అరేబియా నుంచి వచ్చి ఐపీఎస్ ర్యాంకు ఎలా సాధించానన్న విషయాన్ని ఆమె తన వీడియోలో పేర్కొన్నది. ఇక ఆ వీడియోను ఆమె జాజకల్లా అంటూ ఉర్దూ పదంతో సైనాఫ్ చేసింది. అయితే ప్రభుత్వ అధికారిక హోదాలో ఉన్న వ్యక్తి.. ఆ భాష వాడడం సరికాదు అని హిందూ లీగల్ ఫండ్ అనే సంస్థ ఫిర్యాదు చేసింది. వందేమాతం అని కానీ, జై హింద్ అని కానీ తన వీడియో సందేశంలో బుష్రా పేర్కొనలేదని కూడా ఫిర్యాదులో తెలిపారు.

యూపీలోని కన్నౌజ్ జిల్లాలో పుట్టిన బుష్రా.. అలీఘడ్ ముస్లిం వర్సిటీలో మేనేజ్మెంట్ స్టడీస్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసింది. రీసర్చ్ ఫెలోషిప్ జాతీయ పరీక్షలోనూ పాసైంది. కానీ పెళ్లి, పిల్లల వల్ల ఆమె కొన్నాళ్లు సౌదీ అరేబియలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసింది. ఆ తర్వాత ఇండియాకు వచ్చి యూపీఎస్సీ ప్రిపేరైంది. అలీఘడ్ వర్సిటీలోని రెసిడెన్షియల్ కోచింగ్ అకాడమీ తనకు స్టడీ మెటీరియల్ ఇచ్చినట్లు చెప్పిందామె. 2018లో బానో యూపీఎస్సీ పరీక్ష క్లియరైంది. ఆ ఏడాది ఆమెకు 277 ర్యాంక్ వచ్చింది. రైల్వే సర్వీస్‌లో ఆమెకు కేటాయించారు. కానీ ప్రెగ్నెంట్ కావడం వల్ల ఆ ఆఫర్ వదులుకున్నది.

ఆ తర్వాత ఏడాది కూడా యూపీఎస్సీ పరీక్ష రాసి 234 ర్యాంక్ సాధించింది. ఈసారి ఆమెకు ఐపీఎస్ కన్ఫర్మ్ అయ్యింది. 2021లో బెంగాల్ క్యాడర్ ఆఫీసర్ అయ్యిందామె.

తొలి పోస్టింగ్‌లో హూగ్లీ రూరల్ ఏఎస్పీగా చేసింది. ఈ ఏడాది జూన్‌లో ఖరగ్‌పూర్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించింది. ప్రస్తుతం ఆమెను స్టేట్ పోలీసు శాఖకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

# ఎర్రవెల్లి ఎట్లుండే తెల్వదా సార్..

### సర్వేకు వచ్చిన రెవెన్యూ అధికారితో రైతు వాగ్వాదం.. వీడియో




తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి కిలోమీటర్ దూరంలో సర్వే చేయడానికి రెవెన్యూ అధికారులు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక రైతులు రెవెన్యూ అధికారులను అడ్డుకున్నారు. మా భూములు మేము సాగు చేసుకుంటుంటే మీరు ఇప్పుడు ఎందుకు వచ్చి సర్వే చేస్తున్నారు అని వారిని నిలదీశారు.స్థానిక వార్తలుఎందుకొచ్చారని రైతులు అడిగితే.. ఈ ల్యాండ్‌లో 388 ఎకరాల 5 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నది.. ఈ భూమి ఎక్కడి నుంచి ఎక్కడివరకుందనేది సర్వే చేయమని కలెక్టర్ ఆదేశించారని రెవెన్యూ అధికారి చెప్పగా.. ఇంతకు ముందు ఎన్నిసార్లు చేసిన్రు. సార్ ఉన్నప్పుడు నాలుగు సార్లు చేసిన్రు.. ఇప్పుడు మళ్లీ కొత్తగా ఎందుకు సర్వే చేస్తున్నరు అక్కడే ఉన్న ఓ రైతు ప్రశ్నించారు. సర్వే నంబర్‌లో మన భూమి ఉందా లేదా.. అనేది చూస్తున్నం.. అవన్నీ తర్వాత చెప్తమని సదరు అధికారి సమాధానం చెప్పడాన్ని దాటవేస్తుంటే.. అసెంబ్లీలో నిన్న రేవంత్ రెడ్డి ప్రకటించనట్టుగా చేస్తున్నరా.. మరి దేనికోసం చేస్తున్నరని మాకు డౌట్ ఉంటది కదా అని రైతు అడిగారు

325 సర్వే నంబర్‌లో మీకేమైనా సమస్య వచ్చిందా..? వేరేవాళ్లు ఎవరైనా వచ్చి కబ్జా చేసిన్రా.. చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంపియగానే వచ్చి నువ్వు సర్వే చేస్తవా..? నిన్న మొన్న లేనిది ఈ రోజు ఎందుకు చేస్తున్నవ్ నువ్.. 325 ఎక్కడకు పోలేదు.. ఇక్కడే ఉంది.. మీరెలాంటి సర్వే చేసేందుకు అధికారం లేదు సార్.. భూములు మావి ఎక్కడికి పోలేదు.. మంచిగనే ఉన్నయ్ సార్.. ఇంతకుముందు ఎర్రవెల్లి ఎట్లుండే.. ఇక్కడ పంటలు పండించుకొని బతికేటోడు ఎవడు వీళ్లకు తెల్వదా అని ప్రశ్నించాడు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంట్‌డౌన్ షురూ..

తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరుకు తొలి అడుగు పడింది. రెండు కీలక పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రకటించింది.

మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ మరియు వరంగల్ -- ఖమ్మం -- నల్గొండ నియోజకవర్గాల్లో పట్టభద్రుల నమోదు ప్రక్రియకు ముహూర్తం ఖరారైంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందాలనుకునే అర్హులైన డిగ్రీ హోల్డర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానించేందుకు ఈ నెల 20న ఈసీ అధికారికంగా పబ్లిక్ నోటీసు జారీ చేయనుంది.

గతంలో ఓటు హక్కు ఉన్నవారు సైతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.




# స్వల్ప లాభాలతో ముగిసిన నిఫ్టీ..

సెప్టెంబర్ 17: ఇవాళ (గురువారం) భారతీయ స్టాక్ మార్కెట్లు రోజంతా తీవ్ర ఒడిదుడుకుల మధ్య సాగి అంతిమంగా మిశ్రమంగా ముగిశాయి. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు, అంతర్జాతీయ మార్కెట్ సంకేతాల నేపథ్యంలో బెంచ్ మార్క్ సూచీలు పరిమిత శ్రేణిలోనే ట్రేడ్ అయ్యాయి.నిఫ్టీ 53.00 (0.23శాతం) పాయింట్లు పెరిగి 23,270.60 దగ్గర ముగియగా, సెన్సెక్స్ 21.86 (0.029శాతం) కోల్పోయి 74,314.59 దగ్గర స్థిరపడింది.ఈ ఉదయం 10:55 గంటల సమయంలో నిఫ్టీ 23,363.55 వద్ద నాటి గరిష్ఠాన్ని తాకింది. సెన్సెక్స్ కూడా 74,677.56 వద్ద గరిష్ఠానికి చేరింది. మార్కెట్‌లో లాభాల స్వీకరణ చోటుచేసుకోవడంతో ఒంటిగంట సమయంలో ఇండెక్స్‌లు క్రమంగా లాభాలను కోల్పోయాయి. సెన్సెక్స్ 74,163.95 వద్ద నాటి కనిష్ఠ స్థాయికి పడిపోగా, నిఫ్టీ 23,193.65 కనిష్ఠాన్ని తాకింది.

సెషన్ ముగిసే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, డాక్టర్ రెడ్డీస్, ఎస్‌బీఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి హెవీవెయిట్ షేర్ల మద్దతుతో నిఫ్టీ లాభాల్లోకి వచ్చి ముగియగా, సెన్సెక్స్ స్వల్ప నష్టంతో ముగిసింది.

రంగాల వారీ ట్రేడింగ్

హెల్త్‌కేర్, ఆటో, లైఫ్ ఇన్సూరెన్స్, ఫార్మా రంగాలు సానుకూలంగా రాణించగా.. ఓఎన్‌జీసీ, టైటాన్, ఐటీ రంగానికి చెందిన హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్ వంటి షేర్లలో విక్రయాల ఒత్తిడి కనిపించింది.

# యూపీఐ ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినా డబ్బులు కట్ అయ్యాయా? ఇలా చేయండి




యూపీఐలో పేమెంట్ చేస్తున్నప్పుడు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయిందా..? అయినా డబ్బులు కట్ అయ్యాయా..? ఏం చేయాలో తెలుసుకుందాం రండి.

యూపీఐ ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినా డబ్బులు కట్ అయ్యాయా? ఇలా చేయండి కొన్నిసార్లు యూపీఐలో పేమెంట్స్ చేస్తున్నప్పుడు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినా బ్యాంక్ ఖాతాలో డబ్బులు కట్ అవుతాయి. ఇది చూసి చాలా మంది కంగారు పడుతుంటారు. టెక్ నిపుణులు మాత్రం ఇదేమీ పెద్ద సమస్య కాదని, దానికి ఆందోళన అసలే అవసరం లేదని చెబుతున్నారు. విఫలమైన లావాదేవీలో కట్ అయిన డబ్బులు నిర్దిష్ట కాలపరిమితి లోపు తిరిగి ఖాతాకు బదిలీ అవుతాయని వివరిస్తున్నారు. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో సొమ్ము వెనక్కు రాదు. అలాంటప్పుడు ఏం చేయాలో తెలుసుకుందాం.

మొదటి ట్రాన్సాక్షన్ విఫలం కాగానే చాలామంది రెండోసారి పేమెంట్ చేయడానికి సిద్ధమవుతారు. అది తప్పు. ఇలాంటి సమయంలో ముందు మొదటి లావాదేవీ నిజంగా ఫెయిల్ అయిందా.. లేదా? అన్నది స్పష్టంగా తెలుసుకోవాలి. దాని లేటెస్ట్ స్టేటస్‌ను గమనించాలి. ఇందుకోసం యూపీఐ యాప్‌లో లావాదేవీ ఐడీ, స్థితి, మిగతా వివరాలు చూడండి. ఆ తరువాత బ్యాంక్ బ్యాలెన్స్, బ్యాంక్ నుంచి వచ్చిన ఎస్ఎమ్ఎస్ చెక్ చేయండి.

### డబ్బులు తిరిగి ఎప్పుడు వస్తాయి..?

సాధారణంగా కట్ అయిన నగదు తిరిగి ఖాతాలో క్రెడిట్ అవ్వడానికి 1 నుంచి 5 రోజుల (బిజినెస్ డేస్) సమయం పడుతుంది. ఒకవేళ నిర్ణీత కాలం దాటినా డబ్బు వాపసు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూపీఐ సహాయ వ్యవస్థకు ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చు. ఇందుకోసం ట్రాన్సాక్షన్ ఐడీ, డేట్ తదితర వివరాలు కావాలి. ఫిర్యాదు చేసినా నగదు రాకపోతే వెంటనే బ్యాంక్‌కు వెళ్లాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు పరిశీలించిన బ్యాంక్ పరిష్కారం చూపిస్తుంది.

# భారత్‌లో పెరుగుతున్న పరోక్ష ధూమపానం బాధితులు



భారత్‌లో పరోక్ష ధూమపానం తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. 1990తో పోలిస్తే 2023లో ఇతరులు వదిలిన పొగను పీల్చడం వల్ల సంభవించిన మరణాలు దాదాపు 50 శాతం పెరిగినట్లు ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. 2023లో భారత్‌లో సుమారు 3.25 లక్షల మంది పరోక్ష ధూమపానం కారణంగా మరణించినట్లు అంచనా. 1990లో ఈ సంఖ్య సుమారు 2.17 లక్షలుగా ఉంది. అంటే తాము ధూమపానం చేయకపోయినా, ఇతరుల పొగను తరచూ పీల్చే వారికి కూడా తీవ్రమైన ఆరోగ్య ముప్పు ఉందని ఈ గణాంకాలు చెబుతున్నాయి. 2023లో చైనా తర్వాత ప్రపంచంలోనే అత్యధికంగా పరోక్ష ధూమపానానికి గురైన వారి సంఖ్య భారత్‌లోనే ఉన్నట్లు నివేదిక తెలిపింది. దేశంలో సుమారు 44.4 కోట్ల మంది ఇతరులు తాగే సిగరెట్లు, బీడీలు, సిగార్లు లేదా ఇతర పొగాకు ఉత్పత్తుల నుంచి వెలువడే పొగకు గురైనట్లు అంచనా. ప్రపంచవ్యాప్తంగా 2023లో సుమారు 271 కోట్ల మంది పరోక్ష ధూమపానానికి గురయ్యారు. వీరిలో దాదాపు 76.7 కోట్ల మంది చిన్నారులు ఉన్నారు. ఇంట్లోనే కాకుండా కార్యాలయాలు, రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాలు, ఇతరులు ధూమపానం చేసే ప్రాంతాల్లోనూ ఈ పొగకు గురయ్యే అవకాశం ఉంటుంది.

### భారీగా పెరుగుతున్న బాధితుల సంఖ్య..

అయితే గత మూడు దశాబ్దాల్లో పరోక్ష ధూమపానానికి గురయ్యే జనాభా శాతం తగ్గినప్పటికీ, మొత్తం సంఖ్య పెరగడం గమనార్హం. భారత్‌లో వయస్సు ఆధారంగా సర్దుబాటు చేసిన పరోక్ష ధూమపానానికి గురయ్యే వారి శాతం 1990లో 43.2 శాతం ఉండగా, 2023లో 30.6 శాతానికి తగ్గింది. కానీ జనాభా పెరగడంతో పొగకు గురయ్యే వారి సంఖ్య సుమారు 37.5 కోట్ల నుంచి 44.4 కోట్లకు పెరిగింది. పురుషులు, మహిళలు ఇద్దరిలోనూ పరోక్ష ధూమపానం కారణంగా మరణాలు పెరిగాయి. మహిళల్లో మరణాలు 1990లో సుమారు 1.13 లక్షల నుంచి 2023లో 1.56 లక్షలకు పెరగగా, పురుషుల్లో 1.04 లక్షల నుంచి 1.68 లక్షలకు చేరాయి.

### అనేక అవయవాలపై ప్రభావం..

పొగాకు పొగలోని విషపూరిత రసాయనాలు గుండె, రక్తనాళాలు, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. దీర్ఘకాలంగా పరోక్ష ధూమపానానికి గురికావడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి సమస్యల ముప్పు పెరుగుతుంది. ఇప్పటికే గుండె లేదా ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారిలో శ్వాస ఇబ్బందులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. చిన్నారులు కూడా దీనికి ప్రత్యేకంగా సున్నితంగా ఉంటారు. వారి ఊపిరితిత్తులు, రోగనిరోధక వ్యవస్థ ఇంకా అభివృద్ధి చెందుతున్నందున పొగకు గురికావడం వల్ల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, ఇతర శ్వాస సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. గర్భిణీలు పరోక్షంగా పొగ పీల్చడం వల్ల కూడా ఆరోగ్యపరమైన ముప్పు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

### నియంత్రించాల్సిందే..

పరోక్ష ధూమపానాన్ని నివారించడానికి ఇతరుల సమీపంలో ధూమపానం చేయకపోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఉన్న ఇళ్లు, కార్లలో పూర్తిగా ధూమపాన రహిత వాతావరణం ఉండేలా చూసుకోవాలి. ధూమపానం చేసే వారు దాన్ని మానేయడానికి వైద్య నిపుణుల సహాయం, సలహాలు, ధూమపాన విరమణ కార్యక్రమాలను ఉపయోగించుకోవడం మంచిది. పరోక్ష ధూమపానం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన పెంచడం ద్వారా కూడా పొగకు గురయ్యే వారి సంఖ్యను తగ్గించవచ్చు.

# రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కీలకమైన మార్పు..



రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కీలకమైన మార్పుకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ అనుమతి ఇచ్చింది. అడ్వాన్స్‌డ్ రొమ్ము క్యాన్సర్ ఉన్న కొంతమంది రోగులకు ఉపయోగించే క్యామిజెస్ట్రాంట్ అనే ఔషధానికి వేగవంతమైన అనుమతి లభించింది. హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్, హెచ్‌ఈఆర్2 నెగెటివ్ స్థానికంగా అభివృద్ధి చెందిన లేదా ఇతర ప్రాంతాలకు వ్యాపించిన రొమ్ము క్యాన్సర్‌లో, హార్మోన్ చికిత్సతోపాటు సీడీకే4 లేదా సీడీకే 6 నిరోధక మందులు తీసుకుంటున్న సమయంలో ఈఎస్ఆర్1 జన్యు మార్పు కనిపించిన వారికి ఈ ఔషధాన్ని ఉపయోగించవచ్చు. ఈ అనుమతి ప్రత్యేకత ఏమిటంటే, స్కాన్లలో క్యాన్సర్ మళ్లీ అభివృద్ధి చెందుతున్నట్లు కనిపించకముందే రక్త పరీక్ష ద్వారా చికిత్సకు నిరోధకత పెరుగుతోందని గుర్తించి మందును మార్చుకునే అవకాశం కల్పించడం.

### ఈస్ట్రోజెన్ ప్రేరణను అడ్డుకునేలా..

క్యామిజెస్ట్రాంట్ నోటి ద్వారా తీసుకునే ఔషధం. ఇది ఈస్ట్రోజెన్ గ్రాహకాలను లక్ష్యంగా చేసుకుని, హార్మోన్ ఆధారిత క్యాన్సర్ కణాల పెరుగుదలకు ఈస్ట్రోజెన్ ఇచ్చే ప్రేరణను అడ్డుకుంటుంది. ఈ ఔషధాన్ని అబెమాసిక్లిబ్, పాల్బోసిక్లిబ్ లేదా రిబోసిక్లిబ్ వంటి సీడీకే4, 6 నిరోధక మందుల్లో ఒకదానితో కలిపి ఉపయోగించేందుకు అనుమతి ఉంది. ఈఎస్ఆర్1 జన్యు మార్పు అనేది అరొమాటేజ్ నిరోధక మందులతో చేసే హార్మోన్ చికిత్సకు క్యాన్సర్ కణాలు నిరోధకతను పెంచుకునే మార్గాల్లో ఒకటి. వ్యాధి మొదట గుర్తించిన సమయంలో ఈ మార్పు చాలా అరుదుగా కనిపించినప్పటికీ, చికిత్స తర్వాత క్యాన్సర్ పురోగమించినప్పుడు దీని అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అమెరికా నియంత్రణ సంస్థ పేర్కొంది.

### చికిత్స నిరోధకతను గుర్తించవచ్చు..

ఈ చికిత్సలో రక్త నమూనాలోని ప్రసరణలో ఉండే క్యాన్సర్ కణాల జన్యు పదార్థాన్ని పరీక్షిస్తారు. క్యాన్సర్ కణాలు రక్తంలోకి విడుదల చేసే చిన్న డీఎన్ఏ ముక్కల్లో చికిత్సకు నిరోధకతకు సంబంధించిన జన్యు మార్పులను గుర్తించవచ్చు. మూడో దశ సెరెనా-6 అధ్యయనంలో 315 మంది హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్, హెచ్‌ఈఆర్2 నెగెటివ్ స్థానికంగా అభివృద్ధి చెందిన లేదా వ్యాపించిన రొమ్ము క్యాన్సర్ రోగులను పరిశీలించారు. రక్తంలో ఈఎస్ఆర్1 మార్పు కనిపించినా స్కాన్లలో క్యాన్సర్ పురోగతి కనిపించని సమయంలో కొంతమందికి క్యామిజెస్ట్రాంట్‌తో చికిత్స మార్చారు. ఈ గ్రూపులో క్యాన్సర్ పురోగతి చెందకుండా ఉన్న మధ్యస్థ కాలం 16 నెలలుగా ఉండగా, పాత చికిత్స కొనసాగించిన వారిలో అది 9.2 నెలలుగా నమోదైంది.

### మరిన్ని అధ్యయనాలు అవసరం..

అయితే ఈ ఔషధానికి లభించిన అనుమతి వేగవంతమైన అనుమతి కావడంతో దాని ప్రయోజనాలను నిర్ధారించేందుకు మరిన్ని అధ్యయనాలు అవసరం. ప్రాథమిక ఫలితాలను పరిశీలించే సమయంలో మొత్తం జీవనకాలానికి సంబంధించిన సమాచారం ఇంకా పూర్తిగా అందుబాటులో లేదు. రక్తంలో ప్రసరణలో ఉన్న క్యాన్సర్ కణాల డీఎన్ఏ ద్వారా చికిత్సకు నిరోధకతను స్కాన్లలో మార్పులు కనిపించకముందే గుర్తించి చికిత్స మార్చుకునే విధానానికి ఇది తొలి నియంత్రణ అనుమతిగా పేర్కొన్నారు.

# పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడేదెలా..



పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్) మహిళల్లో హార్మోన్లు, జీవక్రియ, పునరుత్పత్తి వ్యవస్థలను ప్రభావితం చేసే సమస్య. ప్రపంచవ్యాప్తంగా సుమారు పది మంది మహిళల్లో ఒకరికి ఈ సమస్య ఉన్నట్లు అంచనా. క్రమం తప్పిన నెలసరి, ముఖంపై అధిక రోమాలు, మొటిమలు, బరువు పెరగడం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ పరిస్థితి ఇన్సులిన్ నిరోధకతతోనూ సంబంధం కలిగి ఉండడంతో జీవన నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. పీసీవోఎస్‌ను పూర్తిగా తిరిగి మార్చడం అరుదుగా సాధ్యమైనప్పటికీ, వైద్యుల పర్యవేక్షణలో ఆహారం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా లక్షణాలను నియంత్రించడం, కొంతమేర ఉపశమనం పొందడం సాధ్యమవుతుంది.

### వ్యాయామం కీలకం..

పీసీవోఎస్ నియంత్రణలో శక్తి, వ్యాయామం ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బరువులు ఎత్తడం వంటి శక్తి కలిగే వ్యాయామాల వల్ల కండరాలు రక్తంలోని చక్కెరను మెరుగ్గా గ్రహిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడడం, అండోత్సర్గం క్రమబద్ధం కావడం, పురుష హార్మోన్ల స్థాయిలు తగ్గడం, సంతానోత్పత్తి మెరుగుపడడం, బరువు, పొట్ట చుట్టూ పేరుకునే కొవ్వు నియంత్రణలోకి రావడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. రోజువారీ ఆహారం కూడా పీసీవోఎస్ లక్షణాలపై ప్రభావం చూపుతుంది. తినే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలతోపాటు హార్మోన్ల ఉత్పత్తి, అండోత్సర్గం, బరువు నియంత్రణ, శరీరంలో వాపు వంటి అంశాలను ప్రభావితం చేస్తుంది. శారీరక శ్రమకు అనుగుణంగా తగినంత ప్రోటీన్, పీచు అధికంగా ఉండే ఆహారం, సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. అదే సమయంలో చక్కెర కలిగిన పానీయాలు, అత్యధికంగా శుద్ధి చేసిన ఆహారాలు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లను పరిమితం చేయడం మంచిది.

### జీవనశైలి మార్పులు అవసరం..

వైద్యుల మార్గదర్శకత్వంలో ఆహారం, వ్యాయామం, జీవనశైలిలో మార్పులను పాటిస్తే నెలసరి మరింత క్రమబద్ధం కావడం, అండోత్సర్గం మెరుగుపడడం, పురుష హార్మోన్ల స్థాయిలు తగ్గడం, సంతానోత్పత్తి మెరుగుపడడం, శక్తి స్థాయిలు పెరగడం, బరువు నియంత్రణ సులభం కావడం వంటి మార్పులు కనిపిస్తాయి. అయితే ప్రతి మహిళలో ఫలితాలు ఒకే విధంగా ఉండవు. సమస్య తీవ్రత, శరీర పరిస్థితి వంటి అంశాలను బట్టి మార్పులు కనిపించే సమయం కూడా భిన్నంగా ఉంటుంది.

### ఎన్ని రోజులు పడుతుంది..

సాధారణంగా రెండు నుంచి ఆరు వారాల్లో రక్తంలో చక్కెర నియంత్రణ, శక్తి స్థాయిల్లో మార్పులు కనిపిస్తాయి. ఎనిమిది నుంచి పన్నెండు వారాల్లో బరువు, శరీర నిర్మాణంతోపాటు హార్మోన్లలో, నెలసరి క్రమంలో మార్పులు వస్తాయి. మూడు నుంచి ఆరు నెలల్లో సంతానోత్పత్తి, చర్మ సమస్యలు, ఇన్సులిన్ నిరోధకత, బరువు నియంత్రణ వంటి అంశాల్లో మెరుగుదల కనిపించే అవకాశం ఉంటుంది. శక్తి వ్యాయామం ప్రారంభించేవారు తమ శారీరక సామర్థ్యం, అలసట స్థాయికి అనుగుణంగా సులభమైన వ్యాయామాలతో మొదలుపెట్టాలి. వారానికి చేసే వ్యాయామం తీవ్రతను అవసరాన్ని బట్టి మార్చుకోవాలి. శక్తి వ్యాయామంతోపాటు నడక లేదా ఇతర శారీరక కదలికలను కలపడం, తగిన విశ్రాంతి, నిద్రకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా అవసరం. పీసీవోఎస్ పూర్తిగా తగ్గిపోవడం అరుదైనా, సరైన వైద్య మార్గదర్శకత్వంతో లక్షణాలను దీర్ఘకాలం నియంత్రించుకోవడం సాధ్యమవుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# అల్లు అర్జున్ 'రాకా' నుంచి క్రేజీ అప్‌డేట్..

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'రాకా'సినిమాకు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ ఎక్స్ వేదికగా 37 అనే నెంబర్‌ని పోస్ట్ చేసింది. అయితే ఈ సంఖ్య వెనుక ఓ కొత్త అప్‌డేట్ రాబోతుందని తెలుస్తుంది. దీంతో

౧ అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. అసలు ఈ ట్రెండింగ్‌లో కనిపిస్తున్న '37' అనే సంఖ్య దేనికి సంబంధించినది? చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఎలాంటి సరికొత్త ప్రకటన రాబోతుంది? అంటూ అల్లు అభిమానులు తీవ్ర ఉత్కంఠతో చర్చించుకుంటున్నారుస్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, సన్ పిక్చర్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ కెరీర్‌లో అత్యంత భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ తరుణంలో




మేకర్స్ ప్లాన్ చేసిన ఈ సరికొత్త సర్ప్రైజ్ అప్‌డేట్ ఏమై ఉంటుందోనని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక క్లారిటీ రానుంది.



# హృదయాన్ని కదిలించిన పాట

అగ్ర కథానాయిక తమన్నా నటిస్తున్న తాజా చిత్రం 'ది వివాన్' త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో ఆమె సిద్ధార్థ మల్హోత్రా సరసన నటిస్తున్నది. ఇటీవలే ట్రైలర్‌ను విడుదల చేశారు. అడవి నేపథ్యంలో మైథలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఛఠ్ పూజ నేపథ్యంలో చిత్రీకరించిన పాట తన కెరీర్‌లోనే ఎంతో ప్రత్యేకమని చెప్పింది తమన్నా. ఆమె మాట్లాడుతూ 'నేను ముంబయిలో పుట్టిపెరిగాను. అక్కడ జుహూ బీచ్‌లో కొన్ని వేలమంది మహిళలు ఛఠ్ పూజ చేయడం చూసేదాన్ని.

అయితే ఆ సంప్రదాయం గురించి నాకు ఎలాంటి వివరాలు తెలియవు. సినిమాలో పాట చిత్రీకరిస్తున్నప్పుడు ఆ పూజ చేయడం ఎంత కష్టమో అర్థమైంది. దాదాపు 36 గంటల పాటు నీళ్లు కూడా ముట్టుకోకుండా భక్తిశ్రద్ధలతో మహిళలు ఆ పూజలో నిమగ్నమవుతారు. బీహారీ సంస్కృతిలో ఈ పూజ అందమైన భాగం. మనం ఉదయించే సూర్యుడికి నమస్కరించి పూజాదికాలు చేస్తాం.

కానీ వారు అస్తమించే సూర్యుడికి కూడా అంతే ప్రాముఖ్యతనిస్తారు. ఈ పాట షూటింగ్ టైమ్‌లో భావోద్వేగాల్ని ఆపుకోలేక కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలున్నాయి. ఏదో అతీతశక్తి నాలో ప్రవేశించి ఉద్వేగాన్ని కలిగించినట్లుగా అనిపించింది. నా హృదయాన్ని కదిలించిన పాట ఇది' అని తమన్నా చెప్పింది.

# 800లకు పైగా ప్రీమియర్ షోలు..

టాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్' చిత్రంపై ట్రేడ్ వర్గాలతో పాటు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నేచురల్ స్టార్ నాని కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా, సినిమా విడుదలకు ముందే సరికొత్త ట్రెండ్‌కు తెరలేపారు. సెప్టెంబర్ 23న తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఏకంగా 800లకు పైగా భారీ ప్రీమియర్ షోలను ప్రదర్శించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.భాషా కోర్సులు నేర్చుకోండి ఇప్పటివరకు విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు, టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇందులో నాని ఇప్పటివరకు చూడని సరికొత్త రగ్గడ్ మరియు మాస్ లుక్‌లో కనిపించనున్నారు. సెప్టెంబర్ 24 నుంచి థియేటర్లలో 'జడల జమాన' అధికారికంగా ప్రారంభం కానుండటంతో నాని అభిమానులు, మాస్ ఆడియెన్స్ ఈ సినిమా కోసం అత్యుత్సాహంతో ఎదురుచూస్తున్నారు. ట్రెండింగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి అదిరిపోయే సంగీతం అందిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా అత్యంత గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.



## చిరు 'కాకా'లో స్నేహ.. మెగాస్టార్‌కి జోడీగా?



మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కాకా' పై టాలీవుడ్‌లో రోజురోజుకూ అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ప్రచార చిత్రాలు, గ్లింప్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఓ క్రేజీ రూమర్ ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. అప్పట్లో అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ప్రముఖ సీనియర్ నటి స్నేహ.. ఇప్పుడు మెగాస్టార్ సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తోంది.భాషా కోర్సులు నేర్చుకోండిఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, 'కాకా' చిత్రంలో స్నేహ చిరంజీవి భార్య పాత్రలో కనిపించనున్నారట. ఈ వార్త నిజమైతే కచ్చితంగా ఇది అభిమానులకు పండగలాంటి వార్తే అవుతుంది. కొన్నేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో స్నేహ మాట్లాడుతూ.. తన కెరీర్‌లో మెగాస్టార్ చిరంజీవితో ఒక్కసారైనా స్క్రీన్ షేర్ చేసుకోవాలని, అది తన చిరకాల కోరిక అని మనసులోని మాటను బయటపెట్టారు. ఆనాడు ఆమె పంచుకున్న కల ఇప్పుడు నెరవేరబోతుండటం విశేషం. వివాహం తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి, సెకండ్ ఇన్నింగ్స్‌లో చాలా సెలెక్టివ్‌గా మంచి ప్రాజెక్ట్స్ మాత్రమే ఎంచుకుంటున్న స్నేహకు.. ఈ సినిమా ద్వారా తెలుగు తెరపై మరోసారి భారీ రీఎంట్రీ లభించినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదిలా ఉంటే, ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉండబోతోంది. ఆక్వా పరిశ్రమలో ఒక సాధారణ సూపర్‌వైజర్‌గా 'కె. సత్యం' అనే విలక్షణ పాత్రలో మెగాస్టార్ కనిపించనున్నారు. పైకి చాలా కూల్‌గా, సాధారణంగా కనిపించే ఈ పాత్ర వెనుక ఒక బలమైన ఎమోషనల్ బ్యాక్‌డ్రాప్ ఉన్నట్లు గ్లింప్స్ చూస్తే స్పష్టమవుతోంది. మరోవైపు, మలయాళ యువ నటి అనస్వరా రాజన్ ఈ చిత్రంలో అత్యంత కీలకమైన 'అమ్ములు పాప' అనే పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా కథా గమనాన్ని మలుపు తిప్పే ఈ పాత్ర చిత్రానికే గుండెకాయ లాంటిదని ఇప్పటికే మేకర్స్ ప్రకటించడం విశేషం.ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ భారీ మాస్ ఎంటర్‌టైనర్‌ను 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే నటి స్నేహ ఎంట్రీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## 'రణబాలి' షూటింగ్ పూర్తి.. అక్టోబర్ 16న గ్రాండ్ రిలీజ్!




టాలీవుడ్ పాన్-ఇండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాషూటింగ్ తాజాగా పూర్తిచేసుకుంది. రౌడీ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ భారీ చారిత్రాత్మక చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అయినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది.ఇక సినిమా థియేట్రికల్ విడుదలకు సరిగ్గా 29 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేశారు. రణబాలి మరియు జయమ్మ మిమ్మల్ని థియేటర్లలో కలవడానికి సరిగ్గా 29 రోజుల్లో సిద్ధమవుతున్నారు అంటూ చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రత్యేకమైన పోస్ట్‌ను షేర్ చేసింది. ప్రేక్షకులకు ఒక అద్భుతమైన విజువల్ వండర్, అసాధారణ సినిమా అనుభూతిని పంచేందుకు కౌంట్‌డౌన్ అధికారికంగా మొదలైందని, రాబోయే అక్టోబర్ 16న దసరా పండుగ కానుకగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైభవంగా ప్రేక్షకుల ముందుకు రానుందని యూనిట్ వెల్లడించింది. మరోవైపు, ఇటీవల విడుదలైన 'రణబాలి' టీజర్ యూట్యూబ్‌లో నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్‌లో నిలవడమే కాకుండా, సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

## దుల్కర్ 'ఆకాశంలో ఒక తార' విడుదల తేదీ ఫిక్స్.. వచ్చేది ఆ రోజునే!



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఆకాశంలో ఒక తార' ఈ సినిమా విడుదల తేదీని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ ఫీల్ గుడ్ మూవీని నవంబర్ 20వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ అప్‌డేట్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకున్న దుల్కర్ సల్మాన్.. "ఇప్పటివరకు ఈ ప్రయాణం చాలా అందంగా సాగింది. నవంబర్ 20న ఈ సరికొత్త ప్రపంచాన్ని మీ అందరికీ పరిచయం చేయడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.. ఇట్లు మీ కృష్ణ" అంటూ తన పాత్ర పేరుతో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు.పవన్ సాధినేని దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో గ్లామరస్ బ్యూటీ శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా మరియు లైట్‌బాక్స్ బ్యానర్‌లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.